NK01A 108

# శ్రీమత్కన్యకా పరమేశ్వరీ
# సుప్రభాతమ్
# దేవీస్తవతారావళీ



పోటుకూరి లక్ష్మీకాన్త

सुहासिनी
[illegible]

# శ్రీమత్కన్యకా పరమేశ్వరీ
# సుప్రభాతమ్
# దేవీస్తవతారావళీ

★

ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ

సర్వస్వామ్యములు రచయిత్రివి ద్వితీయ ముద్రణము

1967 మే

అంకితము



ఆత్మేశ్వరులకు —

# భక్త్యంజలి

శ్రీ కన్యకా పరమేశ్వరి మాకు కులదేవత. జగత్పావనియగు ఆయమ త్యాగశీల సంపద మా సంఘమునకేకాదు. యావత్ప్రపంచమునకే భాగ్యరాశి.

ఆ జగదంబ సంతతిగా ఇంత పరువము నందిన మేము ఆయమకు ఉపచారములు సల్పుట మా కనీస ధర్మము.

సంఘీయులమైన మేమందరమును ఆతల్లికి సుప్రభాత రచనోప చారము చెల్లింపవలెనను సంకల్పము కలిగి విజయవాడ వాస్తవ్యులు కవి పాదుషా శ్రీయుత కొప్పరాపూరి సత్యనారాయణ సోదరులు తొలుదొలుత ఈ రచనోద్యోగమునకై నన్ను ప్రోత్సహించిరి. అనంతరము సికిందరాబాదు వాస్తవ్యులు శ్రీయుత బెల్దె కుమారస్వామి సోదరులుకూడ ఇట్టి రచనయొకటి యుండవలెనని రచయితృ లోకమును ప్రోత్సహించిరి. ఆ ప్రోత్సాహమునందుకొని నేను దీనికి సాహసించితిని.

నాకు ఆత్మ విద్యాగురువులు, పరమ పూజ్యులునైన శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ పెద్దస్వాములు తిరుక్కోవలూరి ఆదివరహాచార్య వర్యులు నా ప్రార్థన మాదరించి ఇట్టి రచనకుగల సాంప్రదాయమును, సాంప్ర దాయిక ఛందో విషయాదులను తెలిపి ఆశీర్వదించిరి.

రచనము నారంభించినదిమొదలు కావ్యమును త్వరలో పూర్తి చేయుడని ప్రతి క్షణమును నన్ను త్వరపెట్టుటయేకాక, శ్రీ వేంకటేశ్వర

సుప్రభాతచ్ఛాయలలో నున్నచో సర్వులు చదువుకొనుటకు వేరే శ్రమ, ప్రయత్నము లేకుండ నుండుననియు, స్తోత్రము, శరణాగతి మున్నగు నన్ని మకుటములును ఉండి తీరవలెననియు పదే పదే సలహాల నొసంగి ఈ కావ్యమింత సర్వాంగ సుందరముగా వెలువడుటకు పూర్తి బాధ్యత వహించినవారు; సోదరులు డాక్టరు శ్రీ సంకా వెంకటచలపతిరావుగారు. కావ్యరచనము ముగియగానే సోదరులు, నాకు కావ్య విద్యా గురువులు శ్రీ బొడ్డు బాపిరాజుగారు ఎప్పటివలె ఈ రచనము నాదరించిరి. ఇంకను పెక్కురు పెద్దలు పండితులు నేనడిగినపుడెల్ల సాంప్రదాయాదిక సందర్భములలో నాకు సలహాల నొసంగిరి. వారెల్లరకును నా నమోవాకములు.

కావ్యమొక విధముగా వ్రాయుట పూర్తి అయిన వెనువెంటనే, విజయవాడ యందు జరిగిన ఆర్యవైశ్య స్థాయీసంఘసమావేశమున గాన మొనర్చి కావ్యశోభ నినుమడింపజేసిన బాపట్ల ప్రార్థనాసంఘ సోదరులకును నా హార్దికాభివందనములు.

ఇయ్యెడ నా ముఖ్యమైన మనవి: గీర్వాణవాణిని కృతిని రచించుటయందు ఇంచుమించుగ నాకిదియే ప్రథమ ప్రయత్నము.

అయినను జగన్మాత శ్రీ కన్యకాంబ నాయెడ సంపూర్ణముగ సుప్రసన్నయై ఆశీర్వదించినది. కావుననే అనిదంపూర్వప్రయత్నముగా ఈ రచనమున కుపక్రమింప సాహసించితిని.

శ్రీ కన్యకామాత సామాన్యమానినికాక త్యాగము, సాహసము, దివ్యత్వము, ప్రేమ అసామాన్య వ్యక్తిత్వముకల దాక్షాయణి యొక్కయు, జగదంబ పార్వతీదేవి యొక్కయు అవతారము. ఆ తల్లియొక్క యీ యవతారరహస్యమును, అధర్మము నెదుర్కొనుటలో, స్వసంఘమువారికి

ఆయున్నత గుణముల నుద్బోధించుటకై ఆయమ నెఱపిన ఆత్మత్యాగ పూర్వకమైన అద్భుత సాహసక్రియలను, మనసార, భక్తిమీర గానము సేయవలెనను ప్రబలసంకల్పమును నన్ను ఈ పావన కావ్యరచనకై ముందుకు ద్రోసినవి.

అపారమగు ఈసాహిత్యవారాంనిధిని వారీతలతో కాకున్నను జోరీతలతో ఈది పారమునందుకొనగల ప్రయత్నభాగ్యమును ప్రసాదించిన మహోదాయులు నా పతిదేవులు.

"మంత్ర విధేయులు" గను, గుణవత్తరులుగను మాబిడ్డలను తీర్చిదిద్దిన మాన్యులువారు! వారి కరకమలములయందే ఈసౌందర్యకమలమును సమర్పించుట; ఈ కావ్యబాలకు భవిష్యమును ఉజ్జ్వలముగ జేయుటలో నాకు తృప్తి నొసంగు మహత్తరకార్యము! ఆ తలంపుతో నీ కృతికన్యను వారికే అప్పగించుచున్నాను.

ప్రసన్నతా రుచిరమైన వారి సౌజన్యము నాకేడుగడయై, నా జీవితమునకు తోడునీడయగుట నా భాగధేయము.

ఈ మధురస్మృతియే ఇతోఽధికముగా నాచే మంచిపనులను చేయించునుగాక.

ఇది ద్వితీయ ముద్రణము. సుమారు మూడునెలల కాల వ్యవధియందే మూడువేల ప్రతులను ఆమోదముతో స్వీకరించి, ఆదరించిన ఆంధ్ర మహాజనులకు నాకైమోడ్పులు. వారికాజగన్మా శ్రీ వాసవీ కన్యకాంబ సకలసంపదభివృద్ధులను, చిరాయురున్నతు నొసంగి రక్షించునుగాక!

ఈ సుప్రభాతోపచార రచనము నందలి సౌందర్యమునకు, సౌలభ్యమునకు, సర్వాతిశయత్వమునకు, సర్వాంగ సంపుష్టతకు మెచ్చి అన్నివిధముల నాకు సహకారమొసంగిన బాపట్ల, వేటపాలెం, భీమవరము, ప్రొద్దుటూరు, చీరాల, అనకాపల్లి, రాజమహేంద్రవరము, విజయనగరము, మార్కాపురము, గుడ్లవల్లేరు మున్నగు నగరముల యందలి ప్రార్థనా సంఘముల వారికి, ఆర్యవైశ్య సోదరులకును నా కృతజ్ఞతాభివందనములు. అంతేకాక ఇంకొక ముఖ్యవిషయమేమన అమ్మ వారి ఈ సుప్రభాతమును అన్నివిధముల ఆదరించి తమిళ లిపిలో ప్రచురించుచున్న మద్రపురీ సోదరులకును, దానికై ప్రోత్సాహముతో ప్రేరణ మందిన మద్రపురీ ధర్మసంస్థల వారికిని, కన్నడ లిపిలో ప్రచురించుచున్న మైసూరు సోదరులకును ముఖ్యముగ శ్రీ పి. వి, రామారావుసెట్టి,గారలకు శ్రీ నాదెళ్ళ సంపత్తుసెట్టి, శ్రీ గొల్లపూడి సుబ్బారావు, శ్రీ పుట్టు గోపాలకృష్ణగుప్తగారలకు తదితర సోదరులకును నాధన్యవాదములు-

అచ్చటచ్చట కొలది మార్పులతోడను, శ్రీ లక్ష్మి, సరస్వతీ దేవుల సంకీర్తనమునకు వీలుపడు మార్పుల సూచనలతోడను కూడిన ఈ ద్వితీయ ముద్రణనుకూడ ప్రథమముద్రణ నాదరించినట్లే ఆంధ్ర మహాజనులాదరించి నాకు ప్రోత్సాహమొసగి శ్రీ కన్యకాజగన్మాత అనుగ్రహమునకు పాత్రులగుదురని ఆశించుచున్నాను.

— లక్ష్మీకాన్తమ్మ.

# శ్రీ కన్యకా పరమేశ్వరీ సుప్రభాతమ్

ధ్యాన, ప్రాతస్స్మరణ, స్తోత్ర, శరణాగతి
మంగళ, జయవాచనైస్సమేతమ్.

( ధ్యానము, ప్రాతస్స్మరణము, స్తోత్రము, శరణాగతి, మంగళము, జయవాచనములతో కూడినది.) సర్వులు రాగయుక్తముగా పాడుకొనుటకు వీలుపడునట్లు శ్రీవేంకటేశ్వర సుప్రభాత ఛాయలలో వ్రాయబడినది.

ఆంధ్ర సరస్వతీ
ఊటుకూరి లక్ష్మీకాన్తా

# ధ్యానమ్.

మందస్మేర ముఖారవింద మధురామ్
మత్తాళి దృజ్మాలికామ్
కారుణ్యాంచిత సౌమ్యమూర్తి మభయామ్
కళ్యాణ కామ్యప్రదామ్
రక్షోఘ్నీమ్, శ్రితవత్సలైక విభవా
మానంద సంవర్ధనీమ్
*శ్రీమద్వాసవ కన్యకామ్, శుభకరీమ్
ధ్యాయే, దయా సాగరీమ్.

తా॥ మందహాసముచే మధురమైన ముఖారవిందము కలదియు, మదించిన తుమ్మెదలను పోలినదృజ్మాలికలచే ఒప్పునదియు, కారుణ్యముతో ప్రకాశించు సౌమ్యమైన ఆకృతి కలదియు, అభయము నిచ్చునదియు, కల్యాణకరమైన కోర్కెల నిచ్చునదియు; రాక్షసులను సంహరించునదియు, ఆశ్రితవాత్సల్యమే వైభవముగా కలదియు, ఆనందమును పెంపొందింప జేయునదియు. శోభనములను కలుగజేయునదియు కృపయందు సముద్రముతో సమానమైనదియు నైన శ్రీమద్వాసవీ కన్యకాంబను ధ్యానించెదను.

---

*“శ్రీమత్సాగర కన్యకామ్’ అని పఠించుచో లక్ష్మీ ధ్యానమగును
“శ్రీమత్పద్మజ భామినీమ్” అని పఠించుచో సరస్వతీ ధ్యానమగును.

# ప్రాతస్స్మరణమ్

ప్రాతస్స్మరామి హృది*వాసవకన్యకాంబామ్
జ్ఞానాంబుజాత మహితోదయ సత్కటాక్షామ్
త్యాగ ప్రవర్ధిత శుభాత్మకులప్రతిష్ఠామ్
చిత్కుండవహ్ని జనితామ్ జగతస్సవిత్రీమ్.

తా॥ జ్ఞానమనే పద్మములకు మహితోదయము కల్గించు కటాక్ష వీక్షణములు కల్గినదియు, తనయొక్క త్యాగముచే పెంపొందింపబడిన ఆత్మకుల ప్రతిష్ఠ కలదియు, చిత్కుండాగ్నియందు జన్మించినదియు, జగత్తులను సృష్టించు నదియునైన శ్రీవాసవీ కన్యకాంబను ప్రాతః కాలమునందు మేల్కొనగానే హృదయమునందు సంస్మరించెదను.

---

* "భార్గవ నందనాంతామ్' అని పఠించుచో లక్ష్మీదేవీస్మరణమగును.

'పద్మజకామినీం తామ్' అని పఠించుచో సరస్వతీ స్మరణమగును.

# సుప్రభాతమ్

కుసుమా సుప్రజాగౌరి, ప్రభాత ముపపద్యతే
ఉత్తిష్ఠ పరమేశాని! కర్తవ్యం లోకరక్షణమ్॥ 1

ఉత్తిష్ఠ యోగమాయే! త్వముత్తిష్ఠోత్తిష్ఠకన్యకే!
ఉత్తిష్ఠకుసుమశ్రేష్ఠిపుత్రికే! సర్వమంగళే॥! 2

శ్రీచంద్రశేఖర, మహేశ్వర, శర్వ, శంభో
శ్రీకంఠ, భూతగణసేవిత, సుప్రసన్న
శ్రీపార్వతీశ, నగరేశ్వర, దేవదేవ
కైలాస భూధరపతే, తవ సుప్రభాతమ్॥ 3

తవ సుప్రభాత మినచంద్రలోచనే
భవతు ప్రవృత్తిరిహ తేఽర్ధితోషణే
సురలోకపాళి మణిపాదపీఠికే
నగరేశ్వరాంకవిహితే, కృపాపరే॥ 4

తవసుప్రభాత మరిలోకమర్దనే
వసతిస్త్వాంబ! వరగౌతమీతటే
పెనుగొండనామనగరే, సుశోభితే
కుసుమాంబికా కుసుమగుప్తవాటికే॥ 5

## శ్రీ ర స్తు

(1) కుసుమాంబిక యొక్క సత్సంతానమైన ఓ గౌరీదేవీ, ప్రభాత సమయ మాసన్నమైనది. లెమ్ము. ఈ శుభసమయమున మేల్కాంచి నీకర్తవ్యమైన లోక రక్షణమును నిర్వహించి మమ్మేలుకొనుము.

(2) యోగమాయా స్వరూపిణివైన కుసుమశ్రేష్ఠి పుత్రికవైన ఓ సర్వ మంగళా, ఓ కన్యకాంబా లెమ్ము,

(3) ఓ చంద్రశేఖరా, మహేశ్వరా......................................... నగరేశ్వరా నీకు సుప్రభాతమగుగాక! లెమ్ము-- మేలుకొనుము.

(4) సూర్య చంద్రులు నేత్రములుగా కలిగిన, శ్రీనగరేశ్వరాంకమున ప్రవర్తించిన, దేవతల శిరస్సులపైగల కిరీటములయందలి మణులచే ఆరాధింప బడు పాదపీఠము కలిగిన ఓదయామయీ! ఈ సుప్రభాతమున నీవు అర్థులను సంతోషపెట్టు శుభప్రవృత్తితో విరాజిల్లుము తల్లీ!

(5) పావనమగు గౌతమీ తీరమున, శోభనమగు పెనుగొండ నగరమున, కుసుమాంబికా కుసుమ శ్రేష్ఠుల మందిరమున నివసించిన తల్లీ, శత్రువులను మర్దించు కన్యకాంబా నీకు సుప్రభాతమగుగాక!

శ్రీమన్మహేశదయితే, శ్రితకల్పవల్లి
గౌరీస్వరూపిణి, నిసర్గ పవిత్రశీలే
ధర్మార్థకామసుఖదే సుగుణాభిరామే
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 6

ధర్మోదయే, కుసుమదంపతిపుత్త్రి, బాలే
సంపత్ప్రదాత్రి, పెనుగొండపురప్రసన్నే
భాగ్యోజ్జ్వలత్ప్రణయ మోహితశంభుచిత్తే
శ్రీకన్యకే, పరశివే తవ, సుప్రభాతమ్॥ 7

యా పార్వతీ, కుసుమగుప్త తపఃప్రసన్నా
యా సా పవిత్రలలితావతతార భూమౌ
తామ్, త్వామ్, శివస్సమవృణోన్నవబాల్యముగ్ధామ్
శ్రీకన్యకే పరశివే తవ, సుప్రభాతమ్॥ 8

శ్రీవిష్ణువర్ధన నృపోఽపిచ బాలికామ్, త్వామ్
దృష్ట్వా ముమోహ, తత్కోప విపన్నతాయై
ఆదర్శరూప మహనీయ చరిత్రశీలే
శ్రీకన్యకే! పరశివే, తవ సుప్రభాతమ్॥ 9

ధర్మోజ్జ్వలా మభయదామ్, నుతరూపలీలామ్
సర్వజ్ఞభక్తలలితామ్, పరమేశ్వరీమ్, త్వామ్
స్వామీశ్వరీమ్, శివమయీమ్, వరధర్మవీరామ్
శ్రీకన్యకే పరశివే, తవ, సుప్రభాతమ్॥ 10

(6) ఓ మహేశ్వర కాంతా! ఆశ్రితులకు కల్పలతవగు తల్లీ, గౌరీ స్వరూపిణీ, సహజముగా పవిత్రమైన శీల సంపదకల మహానుభావురాలా, ధర్మార్థ కామ సుఖములనిచ్చు తల్లీ, సుగుణ సంపదలచే మనోహరమైన అంబా, ఓ కన్యకా పరమేశ్వరీ నీకు సుప్రభాతమగుగాక!

(7) ధర్మోదయము కలిగిన, కుసుమ దంపతులకు కుమార్తెగా జన్మించిన సంపదలనిచ్చిన, పెనుగొండ నగరము ననుగ్రహించిన ముగ్ధప్రణయముచే శంభుని చిత్తముం మోహింపజేసిన ఓ కన్యకా.........

(8) కుసుమ శ్రేష్ఠి తపమునుమెచ్చి భూమియందవతరించిన గౌరీ స్వరూపురాలవైన నిన్ను శివుడు వరించెను. (ఇందాశ్చర్యమేమున్నది?) అట్టి ఓ కన్యకాపరమేశ్వరీ.........

(9) బాలికవగు నిన్ను విష్ణువర్ధనుడు కూడ మోహించెను. కాని అది శివకామినివైన నీ కోపమునకు గురియగుటకే సుమా! ఆదర్శమైన రూప మహనీయ చరిత్ర శీలములుకల ఓ కన్యకాపరమేశ్వరీ.........

(10) ధర్మముచే ప్రకాశించునట్టియు, అభయమొసంగునట్టియు, కొనియాడ దగిన రూప సంపద గల్గిన, సర్వజ్ఞుడైన పరమేశ్వర భక్తిచే లలితమైన, శివ స్వరూపురాలైన ధర్మ వీరురాలవైన నిన్ను స్తుతించెదను, ఓ కన్యకాపరమేశ్వరీ...

వైతాళికాస్తవ, మహాత్మ్యకృతిం స్తువంతి
తూర్యాశ్చమంగళ సుకీర్తన మాలపన్తి
శ్రీచక్రపీఠ సుసమంచిత రమ్యమూర్తే
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 11

శుక్రస్స్వతేర్నిజకరై రవదాతయన్ ఖమ్
ప్రాచ్యాముదేతి, విమలో, జగదేకదీపః
దేవి, ప్రసాదమివ తేఽనుకరిష్యమాణః
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 12

స్మేరప్రభామ్, తవ జగంతి, ప్రకాశయంతీమ్
సద్భక్తి దివ్యమహసా, విశదామ్, విశుద్ధామ్
దృష్ట్వా బభూవ, వికలా కిల చంద్రికాఽపి
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 13

అర్చాపరాయణ కృతాధ్యయన త్రిభంగీమ్
తే కుక్కుటా అనువదంతి తవప్రసాదమ్
రామేతి, పంజరశుకాఅపి, సంస్మరంతి
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 14

వావాతి వాయురయ మున్మిషతామ్, సుమానామ్
ధృత్వా, రజఃపరిమళమ్, మకరందపూరమ్
తద్భారమందగమనో, మలయానిలోఽయమ్
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్ 15

(11) వైతాళికులు నీ మహిమలను పొగడు చున్నారు. మంగళ వాద్యములు నీ మంగళ సంకీర్తన గానము నాలపించు చున్నవి. శ్రీ చక్ర పీఠమునందు సుసమంచితమైన రమ్యమూర్తికల ఓ కన్యకా పరమేశ్వరీ......

(12) దేవీ, తెల్లనైన తన కిరణములచే ఆకాశమును ప్రకాశింపజేయుచు జగదేకదీపమైన శుక్రభగవానుడు, నీ అనుగ్రహమును అనుకరించుటకో యను నట్లు తూర్పుదెస నుదయించు చున్నాడు. ఓ కన్యకాపరమేశ్వరీ!.........

(13) ఈశ్వరుని యందలి సద్భక్తిదివ్యతత్త్వముచే విశదము, విశుద్ధ మునై. జగత్తులకు ప్రకాశమొసగు నీ మందస్మితమునుచూచి సిగ్గుపడి వెన్నెల వికల మనస్సుతో దిగజారి పోవుచున్నది. తల్లీ, శ్రీ కన్యకాపరమేశ్వరీ......

(14) భగవతి! నీ అర్చన యందాసక్తులైన వారిచే చేయబడిన వేదా ధ్యయనమునందలి స్వరత్రయమునకు, నీ (అనుగ్రహ విశేషరూపమైన దానికి) మారు పల్కుచు కోళ్ళు కొక్కొరొకో యను చున్నవి.

పంజరముల యందలి చిలుకలు 'రామా' యని నీనామ స్మరణమును చేయు చున్నవి; ఓ కన్యకాపరమేశ్వరీ.........

(15) ఇపుడే వికసించుచున్న పుష్పముల పుప్పొడియొక్క పరిమళమును. మకరందమును గైకొని, ఆ భారముచే మెల్లగా నడచుచు మలయానిలుడేతెంచు చున్నాడు. తల్లీ కన్యకాపరమేశ్వరీ......

కాశ్మీరచందనసితాభ్ర సుగంధి తోయమ్
సౌవర్ణదివ్యకలశై రిహ సందధానా
ద్వారే వసన్తి, విబుధాస్తవ పూజనాయ
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్ ॥ 16

భాస్వానుదేతి నవరాగమయైర్మయూఖైః
త్వాం, స్వస్తివాచకలయా, పరిసంస్తువన్నః
ఈశానురక్తిరివతే, జయతి ప్రకాశః
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్ ॥ 17

పద్మాని తేఽద్య వికసన్తి హి నేత్ర సామ్యాత్
భృఙ్గాశ్చరన్తి, తవ, దృఙ్గలితాః ప్రసన్నాః
ఇందీవరాణి, పరితో, ముకుళీ భవన్తి
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్ ॥ 18

త్వద్వక్త్రకాన్తి విజితాః కిల, తారకాస్తాః
లజ్జాకులాశ్చ, చకితా, వివశా, వివర్ణాః
అన్తర్హితా అపి, భవన్తి, దివి, క్రమేణ
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 19

శార్దూల కేసరి మరాళ మయూరి కాద్యాః
ప్రస్థానమంగళ ముపేఽద్య తవామనన్తి
ఓంకారరూపవిభవోజ్వలదివ్యమూర్తే
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్ ॥ 20

(16) కుంకుమపువ్వు, చందనము, కర్పూరము మున్నగు పరిమళద్రవ్యములతో కూడిన జలములుకల బంగరు కలశములను చేత ధరించి అభ్యంగనాదికమైన నీ పూజ సల్పుటకై విబుధులు వచ్చి ద్వారమందు వేచియున్నారు. ఓ తల్లీ, కన్యకాంబా! లెమ్ము......

(17) కరములతో నీకు స్వస్తి వాదము పల్కుచు, నిన్ను స్తుతించుటకో యనునట్లు సూర్యభగవానుడు అరుణారుణములైన కిరణములతో ఉదయించుచున్నాడు

నీకు పరమేశ్వరునియందు కల అనురాగమువలె, ఈ ఉషఃప్రకాశము జయమును సూచించుచున్నది. ఓ కన్యకాంబా.........

(18) నీ నేత్రములతో సమానత్వము నొందుటకో యనునట్లు పద్మములు వికసించు చున్నవి. ప్రసన్నములు, లలితములునైన నీ చూపులవలె తుమ్మెదలు తిరుగాడు చున్నవి. అంతటను కలువలు ముడుచు కొనుచున్నవి. ఓ కన్యకా పరమేశ్వరీ.........

(19) నీదంత కాంతిచే ఓడింపబడినవై నక్షత్రములు సిగ్గుపడి, చకితములై, వివర్ణములై ఆకాశమునుండి క్రమముగా మాయమగుచున్నవి. ఓ కన్యకా పరమేశ్వరీ......

(20) శార్దూలము, సింహము, హంస, నెమలి మున్నగు నీ వాహనము లన్నియు ఈ ప్రభాత సమయమున లోకమునకు మంగళకరమైన నీసంచారమునకై వేచియున్నవి. ఓ కన్యకాపరమేశ్వరీ......

దాక్షాయణీ, పతిహితాత్మగుణాచ, సాధ్వీ
సా పార్వతీ కిల, బభూవ హ యోగశక్త్యా
సా త్వం, మనస్విజనతాగ్రచరీప్రభూతా
శ్రీకన్యకే; పరశివే, తవ సుప్రభాతమ్॥ 21

కాత్యాయనీమ్, భువనపాలన కేళిలోలామ్
క్షేమంకరీమ్, ప్రణతవత్సల ధీసమేతామ్
త్వాం, సేవితుంప్రతి, వసంతి చ, లోకపాలాః
శ్రీకన్యకే, పరశివే, సుప్రభాతమ్। 22

మాతస్త్వాభయ శుభాంచిత దివ్యహస్తమ్
కారుణ్య శోభిత విశాల సునేత్ర యుగ్మమ్
ప్రాఙ్మండపం, వసతి, భక్తగణో, దిదృక్షుః
శ్రీకన్యకే, పరశివే, తవ సుప్రభాతమ్॥ 23

లోకావబోధనపరా, నిజయోగముక్తా
హ్యష్టోత్తరైక శతపీఠచరీ చ దేవీ
త్రైలోక్య మాతృవిభవా, విజయా త్వ మాసీః
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 24

సృష్టిస్థితిప్రళయకారణ మూలరూపా
కన్యా, శివప్రణయినీ, కలిహారిణీ, త్వం
అగ్నిప్రవేశ సుభగా కిల, లోకమాతా
శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 25

(21) పతిహితమైన గుణముకల దాక్షాయణి యోగశక్తిచే పార్వతిగా నవతరించినది; ఆ పార్వతియే నీవై అభిమానధనురాంధ్రలో మేటివైతివి. ఓకన్యకా.........

(22) కాత్యాయనియు, భువనములను రక్షించుట యను క్రీడయందాసక్తి కలిగినట్టియు, క్షేమమును కల్గించునట్టియు, నమస్కరించు వారియెడ వాత్సల్యము కల్గినట్టియు నిన్ను సేవించుటకై లోకపాలురువచ్చి వేచియున్నారు. ఓకన్యకా...

(23) అభయ శుభముతో కూడిన నీదివ్యహస్తమును, దయతోశోభించు నీవిశాల నేత్రద్వయమును సందర్శించుకొను ఉత్కంఠతో భక్తగణము ప్రాఙ్మండపమున వేచియున్నది. ఓ కన్యకాపరమేశ్వరీ లెమ్ము. మేలుకొనుము.

(24) లోకములను ప్రబుద్ధమొనర్చుటకై నీవు నిజయోగముక్తురాలవై 108 పీఠములలోనిలిచి త్రైలోక్యమునకు మాతృవైభవము నొసంగి విజయావతారము గైకొంటివి. ఓకన్యకాపరమేశ్వరీ.........

(25) సృష్టిస్థితిలయములకు మూలకారిణివి. కన్యవు. శివకాంతవు. కలిని సంహరించు దానవైన నీవు అగ్ని ప్రవేశముచే సౌభాగ్య స్వరూపము కలదానవై లోకమాతవైతివి. ఓకన్యకాపరమేశ్వరీ.........

బ్రహ్మాత్మికే, పరమపావని, తత్త్వమూర్తే
కళ్యాణి, సుందరి, యశోమయి, కామరూపే
సంపత్కరే, విజయదాత్రి, జయే, శరణ్యే,
* శ్రీకన్యకే, పరశివే, తవ, సుప్రభాతమ్॥ 26

శ్రీకన్యకావరమతే రిహ సుప్రభాతమ్
యే మానవాః, ప్రతిదినంచ పఠన్తి భక్త్యా
తేషాం, పరార్ధపరమాం, ప్రతిభా మనర్ఘా
మాత్మోన్నతించ, కృపయా, విదధాతి దేవీ॥ 27

సుప్రభాతమ్
సమాప్తమ్.

* "కన్యకే అనునది జగన్మాతకు గల పదునాల్గు నామములలో నొకటి అగుటచే ఈ సుప్రభాతము నందలి కేవలము వాసవీ కన్యకా పరమేశ్వరీ గాధాపరములైన శ్లోకములుదప్ప తక్కినవన్నియు పార్వతీ, లక్ష్మీ, భారతీ దుర్గాపరముగకూడ సుప్రభాతోపచారము చేయుటకు సరిపోవును.

(26) బ్రహ్మాత్మిక, పరమపావని, తత్త్వమూర్తి, కళ్యాణి, సుందరి, యశోమయి, కామరూప, సంపత్కారిణి, విజయదాత్రి, జయశీల, సర్వశరణ్యవునై మహాశక్తివైన ఓకన్యకాపరమేశ్వరీ.........

(27) శ్రీకన్యకాపరమేశ్వరియొక్క ఈ సుప్రభాతమును ఏమానవులు ప్రతిదినమును భక్తితో పఠించెదరో, వారికి ఆ జగన్మాత, మిక్కిలి ఉత్కృష్టమైన ప్రతిభను, అమూల్యమైన ఆత్మోన్నతిని నొసంగి రక్షించును.

ఇతిశమ్

సుప్రభాతము సమాప్తము

# శ్రీ కన్యక పరమేశ్వరీ స్తోత్రమ్

మహిళాజన పావన ధర్మరతే
వరవర్ణిని, వాసవి, సౌమ్యమతే,
హరసుందరి, భారతి, భవ్యరమే,
విజయీ భవహే * పెనుగొండ హితే॥ 1

విధివాసవవిష్ణు ముఖాదినుతే
పరమేశ్వరి, శాంభవి, దీప్తగుణే
శ్రితసౌమ్యకృతే, నగరేశహితే
పరిపాలయ మాం, పరిపూర్ణసుఖే॥ 2

భవమోచని, వైష్ణవి, భావగతే
శివకామిని, ధీలలితే, మహితే
త్రిపురారిహితే, సులభే, సుఖదే
వరదా భవ దేవి, కృపాపరమే॥ 3

మణినూపురహారకిరీటశుభే
మునిమానసవందిత పాదయుగే
నిగమాంతవిహార విలాసపదే
వరదా భవ దేవి, కృపాపరమే॥ 4

---

* రజతాద్రిహితే, హరిభావహితే, వర నాదరతే

ఈ,యీ మార్పులచే వరుసగా ఈ స్తోత్రము గౌరీ, లక్ష్మి శారదా దేవులకు అన్వయించును.

# శ్రీకన్యకా పరమేశ్వరీ స్తోత్రము

మహిళా జనమునకు పవిత్రమైన ధర్మమునందు ఆసక్తి కలదానా! ఉత్తమురాలా సౌమ్యమైనమతికలదానా, ఓశివునిరాణీ. సరస్వతీ, మంగళప్రదురాలైన లక్ష్మీ, పెనుగొండయందు హితబుద్ధి కల ఓవాసవీ నీవు విజయిని వగుము. 1

బ్రహ్మ, ఇంద్రుడు, విష్ణువు మొదలైన దేవతలచే నుతింప బడుదానా! పరమేశ్వరీ, శంభునిరాణీ, ప్రకాశించు గుణములు కలదానా, ఆశ్రితులకు హితమును చేయుదానా, పరిపూర్ణసుఖములు కలదానా, నగరేశ్వరస్వామికి హితమైన ఓ వాసవీ! నన్ను పాలింపుము. 2

భవతాపములనుండి విముక్తి కల్గించుదానా, వైష్ణవీ, ఎల్లఱి హృదయములందును నిండియుండుదానా, శివునిరాణీ, ధీలలితురాలా, ఆశ్రితసులభురాలా, సుఖముల నిచ్చుదానా, దయా గుణముచే ఉత్కృష్టమైన ఓదేవీ మాకు కోరిన వరములిమ్ము. 3

మణిమయములైన నూపురహార కిరీటములచే శుభమైన స్వరూపము కలదానా, మునుల మానసములచే వందింపబడు పాదయుగ్మము కలదానా, ఉపనిషత్తులయందు విహరించు పదములు కలదానా, దయారూపిణీ, ఓదేవీ, మాకు వరముల నొసంగుము. 4

మహిషాసురమర్దని, వాసవి, తే
దశరాత్రవిశేష మహఃకలితే
మురమర్దని, మాధవి, మంగళదే,
విజయోస్తు, జయోస్తు, రమే, విజయే॥ 5

అమలే, కమలే, విమలే, నిఖిలే
గిరిరాట్తనయే, కరిరాడ్గమనే
వరనాదరతే, పరతత్త్వహితే
పరిపాలయ మాం,* కుసుమాత్మసుతే॥ 6

భవతాపహరాం, హరకోపనుదామ్
జగదేకనుతాం, ప్రణతార్తిహరామ్
రవికోటిసమాంచితకాన్తితనూమ్
కుసుమాత్మసుతాం, గిరిజాం చ భజే 7

మహనీయ కృపా మహితాభరణామ్
దురితాంజన శైలభిదాత్మ విభామ్
నిజయోగ బలాద్ధృత సర్వభువమ్
కుసుమాత్మ సుతాం భజరే సుదృఢమ్॥ 8

---

* రజతాద్రిహితే, హరిభావరతే.

* రజతాద్రి హితాం, హరిభావరతాం, వరనాదరతాం

16వ పుటను చూడుము

మహిషాసుర మర్దనీ, దశరాత్ర పూజా విశేషోత్సవ సమేతా, మురమర్దనీ, మాధవీ, మంగళ ప్రదాయినీ, విజయ స్వరూపురాలైన ఓరమాదేవీ నీకు విజయమగుగాక! 5

హే అంబా: నీవు స్వచ్ఛమైన దానవు. లక్ష్మివి, విమల స్వరూపవు. నిఖిలాత్మవు. గిరిరాజసుతవు. కరిరాజగమనవు, వరనాదమునందాసక్తి కలదానవు, పరతత్త్వమునందు హితురాలవు. కుసుమ దంపతుల ఆత్మపుత్త్రివి. అట్టి వాసవీమాతా! నన్ను రక్షింపుము. పాలింపుము. 6

సంసార తాపమును హరించు నట్టియు. శివుని కోపము నుపశమింపజేయు నట్టియు కోటిసూర్యసమానమైన కాంతికల తనువు కల్గినట్టియు కుసుమపుత్త్రిని పార్వతిని నిన్ను భజించెదను. 7

ఓమనసా! గొప్పదైన కృపయే ఆభరణముగాగల, పాపమనెడి పర్వతమును భేదించు ఆత్మ కాంతికల, నిజయోగబలముచే ధరింపబడిన సర్వభువనములుకల కుసుమాత్మసుతను దృఢముగా భజింపుము. 8

జగతద్రాసమీహితరూపగుణే
పరమోన్నతసర్గవిభూతిపరే
భవపంక నిమజ్జనతాపఘనామ్
కృపయా పరిపాలయ మాం లలితే॥ 9

యచ్చాపల్యాత్కృతం పాపమ్
తత్సర్వమ్ శ్రితవత్సలే
క్షమస్వ కృపయా దేవి
కన్యే, సౌజన్యభూషితే॥ 10



జగమందలి సమస్తాత్మలయందు సమీహితమైన రూప గుణములుగల, మిక్కిలి ఉత్కృష్టమైన సృష్ట్యాత్మకమైన (ఐశ్వర్య) విభూతిగల ఓదేవీ, భవపంకమున మునుగుటచే ఘనమైన తాపము
కల నన్ను కరుణతో పాలింపుము; రక్షింపుము. 9

చాపల్యము వలన సేనేదైన దోషమును చేసి యుండినచో, ఓతల్లీ! ఆశ్రిత కల్పవల్లీ! సౌజన్యభూషితురాలైన ఓ కన్యకాంబా,
ఆదోషమునంతను దయతో క్షమింపుము. 10

స్తోత్రము సమాప్తము.



# శరణాగతిః

ఉద్యద్భానోరరుణ కిరణై రంచితాబ్జాప్తమిత్రే
ఔదార్య శ్రీమయ వరమధూత్కాంత నిత్యప్రసన్నౌ
భక్తాళీందిందిర సరణతో భ్రాజమానౌ ప్రపన్నౌ
శ్రీమత్కన్యాలలిత చరణౌ, సంప్రపద్యే, శరణ్యౌ॥ 1.

కేత్వంభోజాంకుశ హల సువజ్రాది రేఖాభిరామౌ
తారోదారైర్నఖరరుచిభి ర్ధ్వాన్త పూరం హరన్తౌ
మందారోద్యత్కిసలయ నవారుణ్య మాసారయన్తౌ
శ్రీమత్కన్యాలలిత చరణౌ సంప్రపద్యే శరణ్యౌ॥ 2.

కరుణార్ద్రౌ, ప్రవిమలనఖౌ, లోచనానంద చంద్రౌ
నిత్యోదారౌ, నిరుపమగుణౌ, నిస్తులానంద సాంద్రౌ
కాంతౌ, సేవ్యౌ, కనకసురుచీ, కామదౌ, భక్తకల్పౌ
శ్రీమత్కన్యా లలిత చరణౌ, సంప్రపద్యే శరణ్యౌ॥ 3.

# శరణాగతి

అప్పుడే ఉదయించుచున్న అరుణ కిరణములచే ఒప్పుచున్న పద్మములకు మిత్రములైన, ఔదార్యమను సంపదతో కూడిన తేనెను వెడలగ్రక్కుటచే ప్రసన్నములైన. భక్తులను తేనెటీగలు ముసురుకొనుటచే ప్రకాశించుచున్న. శరణ్యములైన, శ్రీమంత ములైన కన్యకాలలిత చరణములకు ప్రపన్నరాలనయ్యెదను.

కేతువు, పద్మము, అంకుశము, హలము, వజ్రము మున్నగు గొప్పరేఖలచే సుందరములైన. నక్షత్రములను పోలు గోళ్ళకాంతిచే అజ్ఞాన తిమిరమును హరించుచున్న, మందారపు చిగుళ్ళవలె ఎఱ్ఱనికాంతిని ప్రసరింపజేయుచున్న శరణ్యములైన శ్రీమంతము లైన కన్యకాదేవీ లలితచరణములకు ప్రపత్తియొనర్చెదను, 2

కారుణ్యముచే అర్ద్రములైనవి, స్వచ్ఛకాంతి కల నఖములు కలవి, (భక్తుల) నేత్రముల కానందకరములైన చంద్రులైనవి, నిత్యము ఉదారములైనవి, సాటిలేని గుణసంపదకలవి, నిస్తులమైన అనంద ఘనత్వము కల్గించునవి. మనోహరములైనవి శ్రితులకు సేవ్యములైనవి. మేల్మి బంగరు కాంతికలవి, కోర్కెల నిచ్చునవి, భక్తులకు కల్పకములైనవి, అయిన శ్రీమంతములైన కన్యకా లలిత చరణములు నాకు సంప్రపద్యములు. 8

( మంగళమునకు, జయవాచనమునకు తాత్పర్యము సులభము )

# మంగళమ్

శ్రీమత్యై, కుసుమశ్రేష్ఠిపుత్రికాయై, శుభాత్మనే
విద్యామయ్యై, వికాసాయై, విశ్వాయై జయమంగళమ్॥ 1.

లోక కళ్యాణ కారిణ్యై, సర్వలోక విభూతయే
భక్తాశ్రితాభయాయై, తే, భద్రాయై, జయమంగళమ్॥ 2

విష్ణువర్ధన దుష్కామ త్యాగిన్యై, శుచయే, శ్రియై
చిత్రకంఠ నిషూదిన్యై। కన్యాయై జయమంగళమ్॥ 3.

విరూపాక్ష సహోదర్యై, ప్రభావాయై, ధియై, హ్రియై,
బాలనగర వర్ధినై, త్ర్యంబకాయై సుమంగళమ్॥ 4

సితభస్మాంగరాగాయై నాగాభూషాప్రకృతయే
శ్రీకన్యాపరమేశ్వర్యై, నిత్యం భవతు మంగళమ్॥ 5.

# జయవాచనమ్

పూర్ణచంద్ర నిభాననే
స్మితచంద్రికా పరిభాసితే
వైశ్యవంశయశో వివర్ధని
వాంచితార్థవరప్రదే
చంద్రశేఖర పాదపంకజ
సేవనాదృత మానసే
కన్యకే జయ కన్యకే
జయ కన్యకే జయ కన్యకే॥

నాళంవంశ పవిత్ర శ్రీసుశీలాకృష్ణరాయయోః
రాజ్ఞాగర్భ్యాం వసతోః శ్యస్సత్ప్రతికాంధ్ర సరస్వతీ॥
శ్రీరంగనాయికా వేంకటేశస్నుషా గుణాన్వితా
సద్ధర్మకర్మరతయోః క్షీరగ్రామనివాసినోః ॥
ఊటుకూరి హయగ్రీవ పత్నీ లక్ష్మీపదాశ్రయా
లక్ష్మీకాంతాంబికా చక్రే కన్యకాయాస్స్తుతింశుభామ్ ॥

సర్వమ్ సమాప్తమ్
ఓం తత్సత్
సర్వే జనాస్సుఖినో భవంతు.

# దేవీస్తవ తారావళీ

యా దేవీ పరదేవతా త్రిభువన క్షేమంకరీ శాంకరీ
యా నానావిధ దివ్యశస్త్రమహితా భవ్యాంబరాభూషితా
యా లోకైశ్శ్రితదివ్యకల్పలతికా భద్రాయ సంపూజ్యతే
సా చైనీయనిశాట సంహరణ సంరంభోద్యతా పాతు నః॥

ఆంధ్ర సరస్వతీ
ఊటుకూరి లక్ష్మీకాన్తా.

# అఙ్కితమ్

యా దుర్గా ప్రతిమానశక్తిభరితా విద్యాప్రదాత్రీ సతీ
యా స్థైర్యేఽద్రిసుతాసమానమహిమా సేవాధురీణా భృశమ్
సా దీక్షాఘనవైభవా ధృతియుతా దీనావనశ్రీయుతా
కామాక్షీ మహిళావనైకనిరతా భూయాత్సదా శ్రేయసే॥

సమర్పితేయం మాతృశ్రీ కామాక్షీకరపల్లవే
స్తవతారావళీ దేవ్యా జీయాదాచంద్రతారకమ్॥

---

యా దేవీ పరదేవతా త్రిభువన క్షేమంకరీ శాంకరీ
యా నానావిధ దివ్యశస్త్ర మహితా భవ్యాంబరా
భూషితా
యా లోకైకృత దివ్యకల్పలతికా భద్రాయ సంస్థాపితే
యా చైనాయిర నిశాట సంహారణా సంరంభోద్యతా
పాతు నః ॥

ॐ

# దేవీస్తవతారావళీ

కామ్యే కామ్యపుమర్థధాత్రి కమలే కామేశి కళ్యాణదే
కల్హారాంచిత పాణిపల్లవయుగే కళ్యాణి కాత్యాయని
కల్పారామవిహారభోగరసికే కాంతే కళానాంనిధే
కాశీవాసిని కాళికే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 1.

నిత్యానందరసే నిరంజనకలే నిద్రే నిశుంభాపహే
నిర్వాణస్థితిదే నితాంతకరుణే నిత్యోదితే నిర్మలే
నిర్వ్యాజప్రణయాత్మికే నిగమసందోహైస్స్తుతే నిర్మలే
నీహారాద్రిసుతే నిజే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 2.

దుర్గే దుర్గమశైలవాసరసికే ధూమ్రాసురధ్వంసికే
దుర్గాంతాఘవినాశికే దురధిగే దుఃఖార్తసంరక్షికే
దుష్టోన్మత్తపిశాచరాక్షసచమూసంహారలీలాప్రియే
దుశ్శీలోద్యమభీకరే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 3.

రామే రమ్యగుణే రవీందునయనే రాకేందుబింబాననే
రాధే రాధితభవ్యపాదకమలే రక్షోఘ్ని రాసేశ్వరి
రాజ్యశ్రీమయి రక్తబీజశమనే రత్నప్రకాశోజ్జ్వలే
రాశీభూతసుఖే రసే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 4.

చంద్రే చంద్రకలావతంసమహితే చంద్రప్రకాశాధికే
చంద్రామోదిని చంద్రమౌళిదయితే చంద్రానుజే చంద్రికే
చండే చండకముండకాసురహరే చంద్రప్రియే చండికే
చండాంశుద్యుతిశోభితే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 5.

పద్మే పద్మసుసద్మనందితమనఃపద్మే సుపద్మాశ్రయే
పద్మాక్షీసతి పద్మసంభవముఖాస్తోకామరప్రార్థితే
పద్మాభాంచితదేహకాంతి వికసచ్ఛ్రీః పద్మనాభప్రియే
పద్మేశస్తుతవైభవే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 6.

మాయే మాల్యవహే మతంగతనయే మాతంగి మాయాత్మికే
మంత్రాంశే మథితాఖిలాసురమదే మద్యప్రియే మాధవి
మాతర్మంగళదేవతే మధుమతే మందారదామప్రియే
మారశ్రీ ర్మహిషాంతకే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 7

వాణీరూపధరే వరే వరవిపంచీనాద సమ్మోదితే
వాత్సల్యాంచిత వాక్సుధాలహరికా సంపుష్టభక్తౌఘకే
వాల్లభ్యాదృతసృష్టికార్యవిమనఃపద్మోత్థితే వాక్ప్రదే
వారాహ్యాది నిషేవితే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః॥ 8.

సత్యే సత్యపరాక్రమే సకలసంపల్లాభసంధాయికే
సత్యాసత్యవివేకబుద్ధి వరదే సత్యార్థ సంవర్తికే
సత్త్వౌన్నత్యవిభాసహాసరసికే సత్త్వప్రశోభామతే
సచ్ఛృంగార రసాత్మికే కనకదుర్గే శ్రీర్నమస్తే నమః ॥ 9.

సంసారార్ణవతారిణీ హరసతీ సౌశీల్య సంపత్ప్రదా
దారిద్ర్యార్తిహరా రమా భృగుసుతా క్షీరార్ణవోద్భాసినీ
గాఢాజ్ఞానతమోపహా సునయనా వీణారతా శారదా
శాంతాకార శుభాస్పదా సురహితా పాయాజ్జగద్రక్షికా ॥ 10.

కైలాసాచలవాసినీ శివసతీ భక్తార్తి సంహారిణీ
హేలానిర్జిత దుష్టరాక్షసగణా హేవాకసంపత్ప్రదా
కారుణ్యామృత వర్షిణీ మధుహరా కామ్యార్థసంసాధికా
హ్రీ రాజీవదళేక్షణా హితకరీ పాయాజ్జగద్రక్షికా ॥ 11.

అంబా శుంభనిశుంభ సంహరణ సంప్రీణాత్మికా పార్వతీ
శంభోః ప్రేమరసాంబుధి స్సుమసమా శుంభద్గుణా శాంభవీ
అంబాంబా జగదంబికా శ్రుతిశిరస్సీమంతముక్తామణీ
దంభోళిప్రముఖాఖిలాస్త్రనిపుణా పాయాజ్జగద్రక్షికా ॥ 12.

గీర్వాణీ మృదుభాషిణీ నిగమ సంస్తుత్యామలా సాత్త్వికీ
శర్వాణీ రుచిమత్స్మహాస మధురా విష్ణుప్రియా రాజసీ
ఇంద్రాణీ పరమేశయోగరత నిద్రాసుందరీ తామసీ
నిస్త్రైగుణ్యభవా శివా నిరుపమా పాయాజ్జగద్రక్షికా ॥ 13.

ఆమ్నాయామృత వర్షిణీ సదమలా సంతోషవారాంనిధిః
సౌందర్యార్ణవకౌముదీ శశికళాభాస్వచ్ఛిరోజాననా
తేజోభావితవిక్రమా నవనవోద్యద్భానుకోటిప్రభా
భావాతీతమహాత్త్వయోగివినుతా పాయాజ్జగద్రక్షికా॥ 14.

దక్షా దక్షసుతా విపక్షబలవిచ్ఛేదోద్యతా దక్షిణా
కుక్షౌ రక్షితసర్వలోకనివహా దాక్షాయణీ విక్షయా
మోక్షేచ్ఛాయుత భక్తపాలనరతా దక్షాధ్వరధ్వంసినీ
రక్షోఘ్నీ సురరక్షణైకమహితా పాయాజ్జగద్రక్షికా॥ 15.

రాశీభూతసమస్తసౌఖ్యపరమా సౌందర్యరూపాధికా
[illegible]తసమస్త దేవవనితా' లోకైకమాహేశ్వరీ
అంధీభూతసమస్తశత్రువిభవా దిక్పాలకారాధితా
భస్మీభూతసమస్తరాక్షసగణా పాయాజ్జగద్రక్షికా ॥ 16.

ప్రాలేయాచలవంశపావనకరీ భక్తాఘనీ పావనీ
లీలాకల్పితపద్మజాండభువనా చిద్రూపసంధాయినీ
బాలా పాలితధాత్రు విష్ణుగిరిశా హార్యక్షరాడ్వాహనా
లోలాక్షీ ఖలగర్వపర్వతపవిః పాయాజ్జగద్రక్షికా ॥ 17.

ఓంకారాకృతిదివ్యదేహలతికా శక్రాదిసంపూజితా
హ్రీంకారాంచితపీఠికా త్రిణయనా లోకేశ్వరారాధితా
ఐంకారాదివిశేషబీజశుభదా శ్రీచక్రసంచారిణీ
శ్రీంకారాత్మమయీ శివా శివసతీ పాయాజ్జగద్రక్షికా॥ 18.

యా చాంద్రీకృతసర్వలోకసుషమా స్థాణ్వర్ధకాయా సతీ
యా యోగీశహృదున్మ్రక్షీ హరిహృదబ్జాలంక్రియా శ్రీసతీ
యా సాహిత్యరసాకృతి ర్విధిముఖాసీనా శుచిర్వాక్సతీ
త్రైలోక్యాభరణా త్రిమూర్తిలలితా సా పాతుదుర్గాంబికా॥19

కౌమారీ :

యా గౌరీ హరిసోదరీ లయకరీ శ్రీరాజరాజేశ్వరీ
యా హారీ భువనేశ్వరీ సకలసామ్రాజ్యేశ్వరీ శ్రీకరీ
నారీ హరసుందరీ శుభకరీ సౌందర్యరాసేశ్వరీ
కుమారీ రణవీరసాధ్వసకరీ సా పాతు దుర్గాంబికా॥ 20

త్రైమూర్తినీ :

యా భక్తాఘ వినాశినీ సురమణీ చిత్కుండసంవాసినీ
యా వేణీసుమమాలినీ భయదమూకఘ్నీ మనోహారిణీ
యా ఘోరాజివిహారిణీ శరమణీ త్రైమూర్తినీ శూలినీ
శాంతాకారవినోదనీ ప్రమథినీ సా పాతు దుర్గాంబికా॥ 21

కళ్యాణీ :

యా వీణాపరపాణి వైభవఖనీ కామేశ్వరాహ్లాదినీ
యా వాణీ భవనాశనీ నిఖిలలోకోద్భాసినీ పావనీ
యా కాలాకృతిధారిణీ కలిమలప్రధ్వంసినీ కామినీ
కళ్యాణీ నరనాదబిందురమణీ సా పాతు దుర్గాంబికా॥ 22

రోహిణీ :

యా శోభామయరూపిణీ కమలినీ కళ్యాణసంధాయినీ
యా శుంభాభిధ చండదైత్యదమనీ మత్తేభరాడ్గామినీ
యా శంభుప్రతివీరమారజననీ విద్యుత్ప్రభామాలినీ
రుద్రాణీ శుభరోహిణీ రసధునీ సా పాతు దుర్గాంబికా॥ 2

కాళికా :

యా నానాశ్రుతిలోకసంచరణ సంప్రీతాత్మికా కాళికా
యా జ్ఞానాంచితదివ్యదేహలతికా శ్రీపార్వతీనామికా
యా తత్త్వామలభాఃబోధరసికా చాంపేయరుజ్నాసికా
… త్రిశ్రీమధుపాలకా సుతిలకా సా పాతు దుర్గాంబికా॥ 2

చండికా :

యా శక్తిత్రయగుణ్య ధన్యమతికా జ్ఞానాత్మికా రాధికా
యా శ్రీతాండవరమ్యకేళిరసికా సౌవర్ణవర్ణాత్మికా
యా నానారణచండికా దమనికా జ్ఞానప్రసూనాంబికా
హ్రీంకారాంగణదీపికాఽతిరసికా సా పాతు దుర్గాంబికా॥ 25.

వైష్ణవీ :

యా దీవ్యన్నిజతేసా జితరవీ రాజత్కృపా వైష్ణవీ
యా శ్రుత్యంతపవిత్రచిత్రపదవీ పాపాత్మనాం రౌరవీ
యా రక్షోగణభైరవీ శ్రితమహానీపాటవీ శాంభవీ
భక్తాభీష్టశుభార్పణే సురగవీ సా పాతు దుర్గాంబికా॥ 26.

…ద్రా :

యా హేలాపరికల్పితాఖిల జగత్సౌందర్య సర్గాఽనిశం
యా లీలావృగపాంగసంగతదయా దత్తాపవర్గా భృశం
యా పాదానత సర్వదైవతశిరఃకోటీరవర్గా పరా
శ్రేయఃప్రదసత్కృపామధురమార్గా పాతు దుర్గాంబికా॥27

…భద్రా :

… దత్తాఖిలలోకభక్తగణసంభద్రా వినిద్రాఽవనే
… భద్రాత్మజనుస్సమాదృత సముద్రా సా సుభద్రా పరా
యా నిద్రాణజగత్ప్రబోధనకళాకారుణ్యముద్రా సదా
చిన్ముద్రాంకిత హస్తశోభితసుభద్రా పాతు దుర్గాంబికా॥28.





మాతృశ్రీ ప్రింటర్సు, బాపట్ల.

యా దేవి పరదేవతా త్రిభువన క్షేమంకరి శాంకరి
యా నానావిధ దివ్యశస్త్రమహితా భవ్యాంబరాభూషితా
యా లోకైశ్రితదివ్యకల్పలతికా భద్రాయ సంపూజ్యతే
సా చైనీయ నిశాటసంహారణసంరంభోద్యతా పాతు నః